క్లుప్తంగా

క్రిబ్‌కో ఆర్‌జీబీ మెంబర్‌గా జట్టుకొండ సత్యనారాయణ



గరిడేపల్లి : కృషక్ భారతి కోఆపరేటివ్ లిమిటెడ్ (క్రిబ్‌కో) ఆర్‌జీబీ మెంబర్‌గా గరిడేపల్లి మండలంలోని రాయినిగూడెం పీఏసీఎస్ చైర్మన్ జట్టుకొండ సత్యనారాయణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం హైదరాబాద్‌లోని హాకా భవన్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయనను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తన ఎన్నికకు సహకరించిన మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి, డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి, సహకార సంఘం పాలకవర్గం సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

మంత్రి ఉత్తమ్‌ను కలిసిన కాంగ్రెస్ నాయకులు



మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న నాయకులు

మఠంపల్లి : మండలంలోని యాతవాకిళ్లకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. యాతవాకిళ్ల వద్ద గల వేములూరు రిజర్వాయర్ శిఖం భూమి ఆక్రమణను తొలగించాలని, అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు అందేలా చూడాలని కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు గడ్డం వీరయ్య మంత్రిని కోరడంతో ఆయన సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు బండి వెంకటరెడ్డి, కుక్కల నాగరాజు, కాసాని వెంకటాచారి, జక్కుల గురువయ్య, బొమ్మకంటి వెంకటేశ్వర్లు, జాల వెంకటేష్ తదితరులు ఉన్నారు.

బక్కమంతులగూడెం వాసికి జూనియర్ లెక్చరర్ ఉద్యోగం



రాజశేఖర్

మఠంపల్లి : మండలంలోని బక్కమంతులగూడెం గ్రామానికి చెందిన మామిడి రాజశేఖర్ హిస్టరీ సబ్జెక్ట్ జూనియర్ లెక్చరర్‌గా ఎంపికయ్యారు. మంగళవారం స్థానికంగా రాజశేఖర్ మాట్లాడుతూ.. కుటుంబ సభ్యులు, స్నేహితుల సహకారంతో కష్టపడి చదివి జేఎల్ ఉద్యోగం సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మండల, గ్రామ పెద్దలు తదితరులు రాజశేఖర్‌ను అభినందించారు.


స్నేహితుల ఆర్థికసాయం



ఆర్థికసాయం అందజేస్తున్న స్నేహితులు

నడిగూడెం : మండలంలోని కరివిరాలకు చెందిన పాతకొట్ల వెంకటేశ్వర్లు (46) ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. దీంతో 1990- 91 విద్యా సంవత్సరంలో వెంకటేశ్వర్లుతో పాటు కలిసి చదువుకున్న స్నేహితులు మంగళవారం ఆయన కుటుంబసభ్యులకు రూ.22 వేలు ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ పాతకొట్ల నాగేశ్వరరావు, బొడ్డు హుస్సేన్, వట్టికూటి వెంకటేశ్వర్లు, కాసాని ఉపేందర్, రంజిత్, మృతుని భార్య సుమలత, రామ్, రిషి పాల్గొన్నారు.

గ్రంథాలయ సంస్థ చైర్మన్ రామారావుకు సన్మానం



వంగవీటి రామారావుకు శుభాకాంక్షలు తెలుపుతున్న గోసుల రాజేష్

కోదాడరూరల్ : జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా ఎన్నికైన వంగవీటి రామారావును మంగళవారం కోదాడ మండలంలోని కొమరబండలో గల ఆయన నివాసంలో నడిగూడెం మండలం కాగితరామచంద్రాపురం పీఏసీఎస్ చైర్మన్ గోసుల రాజేష్ కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేయాలని ఆయన కోరారు.

'మిట్స్'లో విద్యార్థులకు శిక్షణ తరగతులు

చిలుకూరు : మండలంలోని మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం నెక్స్‌వేవ్ సాఫ్‌వేర్ కంపెనీ వారు ఇంజనీరింగ్, డిప్లొమా విద్యార్థులకు సాఫ్ట్‌వేర్ రంగంపై శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధి, ఫౌండర్ శంశాక్ మాట్లాడుతూ విద్యార్థులు ఆధునిక టెక్నాలజీపై పట్టు సాధించాలన్నారు. ఇంజనీరింగ్ కోర్సులతో పాటు ప్రత్యేక ల్యాంగ్వేజ్ కోర్సులను, స్కిల్స్‌ను నేర్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ మధిర ప్రీతిరెడ్డి, వైస్ చైర్మన్ గౌతమ్‌రెడ్డి, ప్రిన్సిపాల్ నర్సిరెడ్డి, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కోతకు గురైన కాలువ కట్ట

మునగాల : మండల పరిధిలో కృష్ణానగర్- బరాఖత్‌గూడెం గ్రామాల నడుమ సాగర్ ఎడమ కాలువ (పాలేరు కాలువ) కట్ట వర్షపు నీరు, ఊట నీటితో కోతకు గురైంది. మునగాల శివారు నుంచి సుమారు ఐదు కి.మీ డీప్‌కట్‌లో ఉన్న ఈ కాలువ కట్ట కోతకు గురవ్వడంతో ఎగువ నుంచి నీరు కాలువలోకి ప్రవహిస్తోంది. దీంతో ఈ ప్రాంతంలో రైతుల రాకపోకలకు ఇబ్బందిగా మారింది. ఈ విషయమై సంబంధిత శాఖకు సమాచారం ఇచ్చినప్పటికీ పట్టించుకోవడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తక్షణమే కోతకు గురైన కాలువ కట్టకు మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు.



మునగాల శివారులో కోతకు గురైన ఎడమ కాలువ కట్ట

'భగీరథ' నీరు వృథా

మఠంపల్లి : మఠంపల్లి సమీపంలో, చౌటపల్లి వద్ద మట్టపల్లి- హుజూర్‌నగర్ ప్రధాన రహదారి పక్కన మిషన్ భగీరథ పైపులైన్ లీకేజీ అయి తాగు నీరు వృథాగా పోతోంది. నీరు రోడ్లపై, పొలాల్లోకి వృథాగా పోతోందని సంబంధిత అధికారులు స్పందించి లీకేజీలను అరికట్టాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



మఠంపల్లి సమీపంలో వృథాగా పోతున్న నీరు



చౌటపల్లి వద్ద..

ఘనంగా ధన్వంతరి జయంతి



కోదాడరూరల్ : ధన్వంతరి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయీబ్రాహ్మణులు

కోదాడరూరల్ : నాయీబ్రాహ్మణ కులదైవం, వైద్య నారాయణ శ్రీభగవాన్ ధన్వంతరిస్వామి జయంతి వేడుకలను కోదాడ పట్టణంలో నాయీబ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయీబ్రాహ్మణ సంఘం కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. సృష్టిలో మానవ జన్మ మొదలైన తర్వాత మందులు లేని రోజుల్లో మానవాళికి ఆయుర్వేద వైద్యం అందించిన మహనీయుడు ధన్వంతరి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం పెద్దలు సురభి నర్సయ్య, ఆలేటి పెద్ద సత్యనారాయణ, తాడేపల్లి గోవిందరావు, చిన్న సత్యనారాయణ, పాలూరి సత్యనారాయణ, ఆలేటి రాంబాబు, వెంకటేశ్వర్లు, శ్రీహరి, గోపి, శ్రీను తదితరులు ఉన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో ఆయుర్వేద దినోత్సవం



నేరేడుచర్ల : ఆయుర్వేద దినోత్సవంలో పాల్గొన్న ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాజ్యలక్ష్మి, తదితరులు

నేరేడుచర్ల : మున్సిపాలిటీలోని అంగన్‌వాడీ కేంద్రం – 6లో మంగళవారం ఆయుర్వేద దినోత్సవాన్ని (ధన్వంతరి జయంతి) ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాజ్యలక్ష్మి ఆయుర్వేద వైద్యం గురించి వివరించారు. వంటింట్లో దొరికే పసుపు, అల్లం, దాల్చినచెక్క, వాము, మిరియాలు, దనియాలు తదితర వాటితోనే చిన్న చిన్న వ్యాధులను దూరం చేసుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ సరిత, చిన్నారులు, బాలింతలు, గర్భిణులు ఉన్నారు.

అశ్రునయనాల మధ్య రమేష్ అంతిమయాత్ర



రమేష్ మృతదేహానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి

నేరేడుచర్ల : ఆర్యవైశ్య సంఘం నేరేడుచర్ల పట్టణ అధ్యక్షుడు, టీడీపీ పట్టణ అధ్యక్షుడు పాల్వాయి రమేష్ గుండెపోటుతో సోమవారం మృతి చెందారు. మంగళవారం నేరేడుచర్ల పట్టణంలో రమేష్ అంత్యక్రియలు అశ్రు నయనాల నడుమ సాగింది. మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే, సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పొలిట్ బ్యూరో సభ్యుడు బక్కని నర్సింహులు, జాతీయ క్రమ శిక్షణ కమిటీ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు, నల్లగొండ పార్లమెంటు నియోజకవర్గ టీడీపీ కన్వీనర్ కసిరెడ్డి శేఖర్‌రెడ్డి, రాష్ట్ర నేత నెల్లూరు దుర్గాప్రసాద్, నియోజకవర్గ కన్వీనర్ మండవ వెంకటేశ్వర్లు గౌడ్‌లతో పాటు పలువురు నాయకులు, స్నేహితులు, బంధువులు.. రమేష్ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన కుమారుడు పాల్వాయి పృథ్వీ అంతిమ సంస్కారాలు నిర్వహించారు.

ఆలయాల్లో అన్నప్రసాద వితరణ



చిలుకూరు : అభయాంజనేయస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు



అనంతగిరి కొండపై అన్నదానం నిర్వహిస్తున్న హరిహర అయ్యప్ప ఆయల కమిటీ సభ్యులు

అనంతగిరి : మండల కేంద్రంలోని కొండపై తెలంగాణ శబరిమలగా పేరుగాంచిన హరిహర అయ్యప్ప ఆలయంలో అయ్యప్ప దీక్షా స్వాములకు ఆలయ ట్రస్ట్ సభ్యులు మంగళవారం 380 మంది అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ట్రస్ట్ చైర్మన్ కొండపల్లి మురళీకృష్ణ మాట్లాడుతూ.. అనంతగిరి హరిహర అయ్యప్ప ఆలయంలో ప్రతి ఏడాదిలాగే ప్రస్తుతం నిత్యాన్నదానం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పందిరి వీరయ్య, యరసాని వీరయ్య, గవిని రామకృష్ణ, సీహెచ్.రామకృష్ణ, కకిరేణి రామారావు, ప్రభాకర్, గాదం శ్రీను, జంగా శ్రీను, దండు రమేష్, తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న అన్నదానం

మునగాల : మండల కేంద్రం శివారులో ఉన్న శ్రీహరిహరసుత అయ్యప్ప ఆలయం ఆవరణలో అన్నప్రసాద వితరణ కేంద్రంలో అన్నదానం కొనసాగుతోంది. మంగళవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో 230 మంది అయ్యప్ప మాలధారులకు అన్నదానం నిర్వహించినట్లు ఆలయ కమిటీ చైర్మన్ తడకమళ్ల శ్రీనివాసాచారి గురుస్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు కొమ్ము ఈదారావు, సంగిశెట్టి రాము, వల్లోజు వెంకన్న, అయ్యప్ప మాలధారులు పాల్గొన్నారు.

ఆంజనేయస్వామి ఆలయంలో అన్నదానం

చిలుకూరు : మండల కేంద్రంలోని కాలువ ఒడ్డున గల అభయాంజనేయస్వామి ఆలయంలో మంగళవారం చిలుకూరు గ్రామానికి చెందిన పలువురు దాతల సహకారంతో ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో పూజారి రజనీకాంత్ ఆచార్య ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొడారు వెంకటేశ్వర్లు, సభ్యులు, దాతలు, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం



మునగాల : లబ్ధిదారురాలికి చెక్కు అందజేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు



హుజూర్‌నగర్‌రూరల్ : సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేస్తున్న అరుణ్‌కుమార్ దేశ్‌ముఖ్

హుజూర్‌నగర్‌రూరల్ : సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం లాంటిదని హుజూర్‌నగర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అరుణ్‌కుమార్ దేశ్‌ముఖ్ అన్నారు. మంగళవారం హుజూర్‌నగర్ మండలంలోని బూరుగడ్డ ఆవాస గ్రామమైన మాచవరంలో లబ్ధిదారుడు మాడుగుల అంజయ్యకు మంజూరైన రూ.32 వేల విలువ గల చెక్కును అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గడ్డం నాగయ్య, పీఏసీఎస్ వైస్ చైర్మన్ మేకపోతుల వెంకన్న, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు యరగాని నర్సింహారావు, గోపి, వీరబాబు, నాగేంద్రబాబు, కొండలు, కనకయ్య, తదితరులు ఉన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

మునగాల : మండలంలోని ఆకుపాముల గ్రామానికి చెందిన బెల్లంకొండ సావిత్రికి ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన రూ.25వేల చెక్కును మంగళవారం మునగాల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు దేవినేని రవి, పార్టీ ఆకుపాముల గ్రామ శాఖ అధ్యక్షుడు జిల్లా వెంకటేశ్వర్లు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ జిల్లేపల్లి గోపి పాల్గొన్నారు.

నర్సరీల్లో పనులు ప్రారంభించాలి

మోతె : మండలంలోని నర్సరీల్లో మొక్కల పెంచేందుకు మట్టి సంచులు నింపే పనులు ప్రారంభించాలని ఇన్‌చార్జ్ మండల అభివృద్ధి అధికారి ఆంజనేయులు అన్నారు. మంగళవారం మోతె మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఫీల్డ్ అసిస్టెంట్ల సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి నర్సరీలో 10 వేలకు పైగా మొక్కలు పెంచాలని అన్నారు. మండల వ్యాప్తంగా 2024- 2025లో వన మహోత్సవంలో భాగంగా 3 లక్షలకు పైగా మొక్కలు పెంచాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో ఏపీఓ నగేష్, ఈసీ, టీఏలు పంచాయతీ కార్యదర్శి తిరుపతి, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

పీఆర్టీయూతోనే సమస్యలు పరిష్కారం

నేరేడుచర్ల : పీఆర్టీయూతోనే ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం అవుతాయని పీఆర్టీయూ మండల అధ్యక్షుడు యడవల్లి సత్యనారాయణరెడ్డి అన్నారు. మంగళవారం నేరేడుచర్ల మండలంలోని దాచారం, సోమారం గ్రామాల్లో గల ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటు హక్కుపై పీఆర్టీయూ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ టీఎస్ పీఆర్టీయూ ఎమ్మెల్సీ అభ్యర్థి పింగలి శ్రీపాల్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పీఆర్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మన్నెం ఉమాపతిరెడ్డి, మండల మాజీ అధ్యక్షుడు చల్లా ప్రభాకర్‌రెడ్డి, నాగయ్య, మాలోతు బాలు, సురేందర్, శ్రవంతి, లక్ష్మయ్య, రేణుక, వినోద్, గోవిందయ్య, శ్రీనివాస్, సైదయ్య, హరీష్ తదితరులు ఉన్నారు.



ఎమ్మెల్సీ ఓటు హక్కుపై అవగాహన కల్పిస్తున్న పీఆర్టీయూ నాయకులు

వరిలో తెగుళ్లపై అప్రమత్తంగా ఉండాలి

కోదాడరూరల్ : వరిలో వస్తున్న తెగుళ్లపై రైతులు అప్రమత్తంగా ఉండాలని కోదాడ వ్యవసాయ సంచాలకులు యల్లయ్య సూచించారు. మంగళవారం కోదాడ మండలంలోని కాపుగల్లు రైతు వేదికలో రైతు నేస్తం కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రైతులు పొలాలకు యూరియాను అధికంగా వాడొద్దని, యూరియా ఎక్కువైతే పంటకు చీడపీడలు ఆశించే అవకాశం ఉంటుందని తెలిపారు. వాతావరణంలో వస్తున్న మార్పులతో బ్యాక్టీరియా ఎండుతెగులు, అగ్గితెగులు, సుడి దోమ వంటి తెగుళ్లు సోకుతున్నాయని వాటి నివారణకు స్ట్రెప్టోమైసిన్, ప్లాంటమైసిన్ లేదా అగ్రీమైసిన్, పైమెట్రిజోన్, ఐసోసైక్లోసిరమ్ వంటి మందులను వ్యవసాయాధికారుల సూచనల మేరకు స్ప్రే చేసుకోవాలన్నారు. అనంతరం గ్రామంలోని వరి పంటలను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏఓ పాలెం రజిని, ఏఈఓలు ఝాన్సీ, సల్మా, మహేష్, నగేష్, రైతులు ఉన్నారు.



కాపుగల్లులో వరి పంటను పరిశీలిస్తున్న ఏడీఏ యల్లయ్య, తదితరులు

మైహోమ్ పరిశ్రమకు అవార్డులు



అవార్డు అందుకుంటున్న మైహోమ్ పరిశ్రమ అధికారులు

మేళ్లచెరువు : గనుల భద్రత, ఉత్పత్తిలో భాగంగా మేళ్లచెరువు మండలంలోని మైహోమ్ పరిశ్రమకు అవార్డులు లభించినట్లు పరిశ్రమ అధికారులు మంగళవారం తెలిపారు. మైహోమ్ పరిశ్రమకు చెందిన బి గ్రూప్ పనితీరులో చౌటపల్లి మైన్స్ తృతీయ స్థానంలో, సీ గ్రూప్ పనితీరులో వేపలమాధవరం మైన్స్ ప్రథమ స్థానంలో నిలిచినట్లు వారు పేర్కొన్నారు. చింతలపాలెం మండలంలోని అంజనీ సిమెంట్ పరిశ్రమలో జరిగిన సున్నపు రాయి గనుల భద్రత వారోత్సవాల ముగింపు సభలో అవార్డులను మైన్స్, సేఫ్టీ డైరెక్టర్ ఉమేష్ మధుకర్‌రావు సవార్కర్ చేతుల మీదుగా మైహోమ్ సంస్థ ప్రెసిడెంట్ ఎస్. శ్రీనివాసరావు, మైన్స్ జనరల్ మేనేజర్ శ్రీనివాసరావులు అందుకున్నట్లు తెలిపారు.

ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేయాలి

హుజూర్‌నగర్ : కార్మిక హక్కుల కోసం స్థాపించిన మొట్టమొదటి సంఘం ఏఐటీయూసీ అని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం హుజూర్‌నగర్‌లోని మార్కెట్ యార్డ్‌లో నిర్వహించిన సివిల్ సప్లై హమాలీ వర్కర్స్ యూనియన్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 31న ఏఐటీయూసీ 105వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఏఐటీయూసీ అనుబంధ సంఘాలంతా కలిసి విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో బాణావతి సైదులు, పండగ వెంకన్న, జక్కుల మల్లయ్య, బి.వెంకటాద్రి, పనుగోతు గోపి, డి.అంజయ్య, బి.రామ్మూర్తి, జెట్టి వెంకన్న, చక్రాల వెంకటేశ్వర్లు, పి.సిపాయి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్

ఆంజనేయస్వామికి ఆకుపూజ



ఆకుపూజలో పాల్గొన్న భక్తులు

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని బూరుగడ్డ గ్రామంలో ఉన్న శ్రీఆదివరాహ లక్ష్మీనర్సింహ వేణుగోపాలస్వామి దేవాలయంలో ఆంజనేయస్వామికి మంగళవారం అర్చకులు ఘనంగా ఆకుపూజ నిర్వహించారు. ఆలయంలో ఉదయం సుప్రభాతసేవ, ఆరాధన, మంగళాశాసనం, క్షేత్రపాలకుడికి పంచామృతాలు, 108 తమలపాకులతో అభిషేకం, ఆకుపూజ, గంధ సింధూరం, మన్యసూక్త పారాయణం, శ్రీరామ, ఆంజనేయ అష్టోత్తర శత నామావళి, అలంకరణ, తీర్థప్రసాద వితరణ తదితర కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన శీలం నరేష్- నవ్య దంపతులు రూ.18 వేల 16 విలువ గల అద్దాల తలుపులను ఆలయానికి చేయించినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి లక్ష్మణరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ యరగాని గురవయ్యగౌడ్, ఆలయ అర్చకులు హరీష్‌కుమార్‌చార్యులు, ఆలయ సిబ్బంది యరగాని కిరణ్‌గౌడ్, గోవిందరెడ్డి, రమేష్, ఉపేందర్, ధర్మకర్తలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

చిలుకూరు : మండలంలోని బేతవోలు విద్యుత్ సబ్ స్టేషన్‌లో మరమ్మతులు చేపడుతున్నందున ఫీడర్ పరిధిలో బుధవారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ ఏఈ రామిశెట్టి శ్రీనివాస్‌రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బేతవోలు ఫీడర్ పరిధిలోని బేతవోలు, జెర్రిపోతులగూడెం, ఆచార్యులగూడెం, చెన్నారిగూడెం, పోలేనిగూడెం, సీతారాంతండా, కొమ్ముబండాతండా గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

జర్నలిస్టుల రక్షణకు చట్టం తేవాలి

హుజూర్‌నగర్ : జర్నలిస్టుల రక్షణకు ప్రభుత్వం చట్టం తేవాలని ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కోలా నాగేశ్వరరావు కోరారు. హుజూర్‌నగర్ నియోజకవర్గానికి చెందిన జర్నలిస్టు సందీప్‌పై హత్యాయత్నం చేయడాన్ని ఖండిస్తూ నిరసనగా జర్నలిస్టు సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం హుజూర్‌నగర్ పట్టణంలోని సీఐ కార్యాలయం వద్ద, ప్రధాన రోడ్డుపై నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. అనంతరం డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి, సీఐ చరమందరాజులకు వినతిపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో జర్నలిస్టు సంఘాల నాయకులు రాజా రమేష్, శ్రీనివాసచారి, రామనాథం, రాంప్రసాద్, జానీపాషా, నక్క నరేష్, నాగుల్ మీరా, టి.రమేష్ రెడ్డి, ఎ.వెంకటేశ్, పి.నాగరాజు, డి.వెంకటరెడ్డి, కె.సందీప్, జయరాజు, రామయ్య, టి.నరేష్, టి.వెంకన్న, నరేష్, రామకృష్ణ, నరేందర్, సతీష్, బి.నాగేశ్వరరావు, తేజస్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టులపై దాడి చేసిన వారిని శిక్షించాలి

కోదాడరూరల్ : జర్నలిస్టులపై దాడులకు పాల్పడే వారిని కఠినంగా శిక్షించాలని సూర్యాపేట జిల్లా ప్రెస్ క్లబ్ (ఐజేయూ) అధ్యక్షుడు గింజల అప్పిరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. రెండు రోజుల క్రితం హుజూర్‌నగర్ నియోజకవర్గం పాలకవీడు మండలం జాన్‌పహాడ్ దర్గా వద్ద జర్నలిస్టు సందీప్‌పై దాడి చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. జర్నలిస్టులకు భద్రత కల్పించాలని ఆయన కోరారు.

కార్మికుల హక్కుల కోసం సీఐటీయూ నిరంతర పోరాటం

హుజూర్‌నగర్ : కార్మికుల హక్కుల కోసం సీఐటీయూ నిరంతరం పోరాడుతుందని ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను అన్నారు. మంగళవారం స్థానిక మున్సిపాలిటీ చెత్త బండి ఆటో డ్రైవర్లు సీఐటీయూలో చేరారు. అనంతరం కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంట్రాక్ట్ బేసిక్‌లో పని చేస్తున్న మున్సిపాలిటీ చెత్త బండి ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో అధ్యక్ష, కార్యదర్శులు పి.పుల్లయ్య, ఎం.శేఖర్, కమిటీ సభ్యులు పి.సాయి, పి.సోమయ్య, బి.కనకారావు, పి.శోభన్‌బాబు, కె.కిరణ్ మాదాస్, చారి తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న మ్యాజిక్ షో



మ్యాజిక్ షో నిర్వహిస్తున్న శ్రీకాంత్

నేరేడుచర్ల : మున్సిపాలిటీలోని శ్రీవాణి, ప్రగతి ఇంగ్లిష్ మీడియం పాఠశాలల్లో వేర్వేరుగా మంగళవారం ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ క్లబ్ శిక్షకుడు, మెజీషియన్ శ్రీకాంత్ నిర్వహించిన మ్యాజిక్ షో విద్యార్థులను ఆకట్టుకుంది. ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ క్లబ్ నేరేడుచర్ల హరివిల్లు, సూర్యాపేట ఏరియా ఇన్‌చార్జ్ వీరవల్లి శ్రీలత అధ్యక్షతన ఈ మ్యాజిక్ షో జరిగింది. ఈ సందర్భంగా గోల్డ్ సెట్టింగ్, మెమోరి టెక్నిక్, ఈజీ మ్యాథ్స్ స్టడీ తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కొణతం సీతారాంరెడ్డి, కొప్పుల భాస్కర్‌రెడ్డి, డైరెక్టర్లు కొప్పుల రంగారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విశ్వకర్మ సెల్ నియోజకవర్గ కన్వీనర్‌గా బ్రహ్మచారి



బ్రహ్మచారిని సన్మానిస్తున్న బీజేపీ నాయకులు

హుజూర్‌నగర్ : భారతీయ జనతా పార్టీ విశ్వకర్మ సెల్ హుజూర్‌నగర్ నియోజకవర్గ కన్వీనర్‌గా పట్టణానికి చెందిన గోధురి బ్రహ్మచారి నియమితులయ్యారు. మంగళవారం కోదాడలో జరిగిన కార్యక్రమంలో బీజేపీ విశ్వకర్మ సెల్ జిల్లా కన్వీనర్ కట్టుకోజు నాగేంద్రచారి.. బ్రహ్మచారిని నియమిస్తున్నట్లు ప్రకటించారు. బీజేపీ రాష్ట్ర నాయకులు మర్రి రాజశేఖర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు బొబ్బ భాగ్యరెడ్డి, కోదాడ నియోజకవర్గ కన్వీనర్ కనగాల నారాయణ సమక్షంలో బ్రహ్మచారికి నియామకపత్రం అందజేసి సన్మానించారు. ఆయనను ఎస్.హనుమంతరావు, బి.కృష్ణంరాజు, వి.పురుషోత్తం, సత్యనారాయణ, వి.పిచ్చయ్య, జె.జనార్దన్, బి.సాయి, సతీష్, నాగిరెడ్డి, వీరారెడ్డి, అంజిరెడ్డి, సైదులు శ్రీకాంత్ సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

సూపర్‌మార్కెట్ ముందు కట్ల పాము హల్‌చల్

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్‌లో మంగళవారం రాత్రి కట్ల పాము హల్‌చల్ చేసింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని ఓ సూపర్ మార్కెట్ వద్ద ప్రజలకు కట్ల పాము కనపడింది. ప్రజలను చూసి భయంలో దుకాణం ముందు ఉన్న బైక్‌లోకి దూరింది. యజమాని బైక్ భాగాలు విప్పి కట్లపామును చంపివేశాడు. దీంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు.

వ్యవసాయ మోటార్ల వైర్లు చోరీ

పెన్‌పహాడ్ : దోసపహాడ్, అన్నారం గ్రామాల్లోని సాగర్ ఎడమ కాలువపై రైతుల వ్యవసాయ మోటార్ల వైర్లను దుండగులు మంగళవారం చోరీ చేశారు. గ్రామాలకు చెందిన తండు దుర్గయ్య, జిన్న చంద్రారెడ్డి, ఋషికుమార్, దామోదరరెడ్డితోపాటు మరికొంత మంది రైతుల వ్యవసాయ మోటార్ల వైర్లు చోరీకి గురయ్యాయి. దుండగులను పట్టుకొని తమను ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.